నోటిఫికేషన్ ప్రతుల ప్రదర్శన

నోటీసు బోర్డుపై వివరాల ప్రతిని ఉంచుతున్న అధికారి

బోనకల్లు, నవంబర్ 3: అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ సమాచారాన్ని ప్రజలకు తెలియజేసేందుకు గ్రామపంచాయతీ కార్యాలయ నోటీసు బోర్డులపై నోటిఫికేషన్‌కు సంబంధించి వివరాలు అంటించారు. ఈ సందర్భంగా ఎన్నికల ఎలక్ట్రోల్ అధికారి బయ్యవరపు అశోక్ మాట్లాడుతూ మండలంలోని 22 గ్రామాల్లో మధిర ఎస్సీ రిజర్వుడ్ అభ్యర్థి పోటీచేసేందుకు ఎన్నికల కమీషన్ ఇప్పటికే నోటిఫికేషన్ జారీ చేసిందని, ఈ నెల 10వ తేదీ వరకు ఆదివారం మినహా అన్ని రోజుల్లో అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసే అవకాశం కల్పించిందన్నారు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి

తనిఖీ చేస్తున్న ఎస్సై, సిబ్బంది

చింతకాని, నవంబర్ 3 : వాహనదారులు ఎన్నికల నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఎస్సై రాజేందర్ అన్నారు. లచ్చగూడెం, రామకృష్ణాపురం గ్రామాల వద్ద వాహనాల తనిఖీని శుక్రవారం విస్తృతంగా నిర్వహించి మాట్లాడారు. ద్విచక్ర వాహనాలు, కార్లు తదితర వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

బనిగండ్లపాడు పీహెచ్‌సీలో వైద్య పరీక్షలు

గర్భిణులకు పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

ఎర్రుపాలెం, నవంబర్ 3: బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు పుష్పలత, సమీర ఆధ్వర్యంలో శుక్రవారం ఏఎన్‌సీ శిబిరం నిర్వహించారు. గర్భిణులకు పరీక్షలు నిర్వహించి వారిలో రక్తహీనత ఉన్న వారిని గుర్తించి వారికి పౌష్టికాహారం తీసుకోవాలని, ప్రతిరోజు క్రమం తప్పకుండా ఐరన్, ఫోలిక్ మాత్రలు వేసుకోవాలని సూచించారు. గర్భిణులైవేటు ఆసుపత్రులకు వెళ్లకుండా ప్రసవానికి బనిగండ్లపాడు ప్రభుత్వ ఆసుపత్రికి రావాలని, ప్రైవేటు ఆసుపత్రుల్లో సిజీరియన్ ఆపరేషన్ చేసే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి : డీఈవో

ముదిగొండ, నవంబర్ 3 : స్టేప్ ఎడ్యుకేషనల్ ఎచ్చీవ్‌మెంట్ సర్వే పరీక్ష జరుగుతున్న తీరును డీఈవో సోమశేఖర శర్మ శుక్రవారం పరిశీలించారు. న్యూలక్ష్మీపురం, బాణాపురం పాఠశాలను సందర్శించిన ఆయన విద్యార్థులు పరీక్ష రాస్తున్న తీరును ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యా ప్రమాణాలు తెలుసుకునేందుకు నిర్వహిస్తున్న పరీక్షల పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. విద్యా ప్రమాణాలు మెరుగుర్చటం, సిలబస్‌లో మార్పులు తదితర అంశాలను పరిశీలిస్తారన్నారు. అనంతరం పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. పాఠశాల రికార్డులను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో

బోనకల్లు : పార్టీలో చేరిన వారితో మధిర బీఆర్ఎస్ అభ్యర్థి, జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు , చింతకాని : బీఆర్ఎస్‌లో చేరిన వారితో కమల్‌రాజు

అందరికి అండగా బీఆర్ఎస్

బోనకల్లు, నవంబర్ 3: ప్రజలకు, కార్యకర్తలకు అందరికి రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ వెన్నంటే ఉంటుందని మధిర బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజు అన్నారు. బోనకల్లు గిరిజ నకాలనీలోని 10 కుటుంబాల వారు శుక్రవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి లింగాల కమల్‌రాజు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించి మాట్లాడారు. కార్యకర్తలు, నాయకులు కష్టపడి పనిచేసి ప్రజల్లో పార్టీపై నమ్మకం పెంచాలన్నారు. కార్యక్రమంలో బంధం శ్రీనివాసరావు, చేబ్రోలు మల్లికార్జునరావు, వేమూరి ప్రసాద్, బానోత్ కొండ, చావా వెంకటేశ్వరరావు, నరసింహారావు, పోటు వెంకటేశ్వర్లు, తేళ్లూరి రమేశ్, బానోత్ రాజు, మందా హైమావతి, అంతోటి జమలమ్మ, భూక్యా సైదా, గుగులోతు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

చింతకాని, నవంబర్ 3 : నిరుపేదలకు అండగా సీఎం కేసీఆర్ పథకాలు అమలు చేస్తున్నారని, గ్రామాల్లో దళితబంధు అమలుతో దళితుల జీవితాల్లో ఊహించని మార్పులు వచ్చాయని జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు అన్నారు. రామకృష్ణాపురంలో కురుగుంట్ల రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకు చెందిన 5 కుటుంబాల వారు బీఆర్ఎస్‌లో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు కురుగుంట్ల రవీందర్‌రెడ్డి, కన్నెబోయిన కుటుంబరావు, పర్చగాని తిరుపతి కిషోర్, కోపూరి పూర్ణయ్య, పెంట్యాల పుల్లయ్య, మంకెన రమేశ్, గురజాల హనుమంతరావు, పిన్నెల్లి శ్రీనివాస్, శెట్టి సురేశ్, సకినాల అంజయ్య, వీరబాబు, యాదగిరి, నాగేశ్వరరావు, కోటేశ్వరరావు, హనుమంతరావు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో ఉండే అభ్యర్థిని గెలిపించాలి

చింతకాని, నవంబర్ 3 : మధిర నియోజకవర్గంలో నిత్యం ప్రజలకు, నాయకులకు, అధికారులకు అందుబాటులో ఉండే జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్‌ను గెలిపించాలని బీఆర్ఎస్ మండల కార్యదర్శి బొడ్డు వెంకట్రామారావు అన్నారు. బస్వాపురం గ్రామంలో బూత్, గ్రామ కమిటీ, వారితో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ఇంటింటి ప్రచారం చేశారు. కారు గుర్తుపై ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ప్రచార కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండల, గ్రామ శాఖ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, బూత్ కన్వీనర్లు, కమిటీ సభ్యులు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రచార వాహనాలు సిద్ధం

మధిర, నవంబర్3: మధిర అసెంబ్లీ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోరుతూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రచార వాహనాలను ఏర్పాటు చేశారు. ఈ వాహనాల అనుమతుల కోసం మధిర అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి జీ.గణేశ్‌ను కోరారు. బోనకల్లు, మధిర, ఎర్రుపాలెం, చింతకాని, ముదిగొండ మండలాల్లో ఈ వాహనాల ద్వారా ప్రచారం చేపట్టేందుకు నియోజకవర్గ పార్టీ నిర్వాహకులు బాధ్యతలు అప్పగించారు.

బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

ఎర్రుపాలెం, నవంబర్ 3: నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి జడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజు గెలుపు కోరుతూ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి తిరిగి డోర్‌పోస్టర్లను అంటిస్తూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు చావా రామకృష్ణ, పంబి సాంబశివరావు, దేవరకొండ శిరీష, శీలం కవిత, మొగిలి అప్పారావు, బాలరాఘవరెడ్డి, శ్రీనివాసరెడ్డి, కొండేపాటి సాంబశివరావు, రామకోటయ్య, శిరీష, కృష్ణారావు, కిశోర్‌బాబు, రవి, భాస్కర్, చిరంజీవి, సుదీర్, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చింతకాని : బస్వాపురంలో ఇంటింటి ప్రచారం

ముదిగొండ, నవంబర్ 3 : మధిర బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజ్ గెలుపును కాంక్షిస్తూ ముదిగొండలో శుక్రవారం జోరుగా ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని లక్ష్మీ నర్సింహ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు వివరించారు. కార్యక్రమంలో నాయకులు మందరపు ఎర్ర వెంకన్న, లక్ష్మీ, తోట ధర్మారావు, తేరాల రామారావు, షేక్ కాజా, రొంపిచర్ల సత్యవాణి, రాణి, సుధారాణి, మల్లారపు సురేశ్, కొమ్మూరి స్వాతి, రమేశ్, యుగంధర్, మల్లెల నాగయ్య, మల్లయ్య, ఉన్నం రవి, కనకయ్య, దోమల పుల్లయ్య, షేక్ మైబూ, రామారావు, నాగేశ్వరరావు, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

మధిర : ప్రచారానికి సిద్ధంగా ఉన్న వాహనాలు, ఎర్రుపాలెం : ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ముదిగొండ : ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

నలుగురు కొడుకులు సంతానం..

మూడు రోజులుగా వంతెనపైనే తండ్రి జీవనం..

74 ఏళ్ల వృద్ధుడిని ఆశ్రమానికి తరలించిన స్థానికులు

ఎర్రుపాలెం, నవంబర్ 3: ఆ వృద్ధుడికి 74 ఏళ్లు. అసలే అనారోగ్యం. ఆపై నడవలేని దైన్యం. కానీ అతడికి ఉన్న నలుగురు కొడుకుల ఆదరణనూ నోచుకోలేని దయనీయం. అతడే.. మండలంలోని కండ్రిక గ్రామస్తుడు మాలోతు చంద్రు. పోలీసులు, బాధితుడి కథనం ప్రకారం.. మాలోతు చంద్రుకు నలుగురు కొడుకులు. ఇతడికి అరోగ్యం సహకరించకపోవడం, కుటుంబ సమస్యలు ఎదురుకావడం వంటి కారణాలతో మూడు రోజుల క్రితం ఇంటి నుంచి బయటకు వచ్చాడు. మండలంలోని మీనవోలు పెట్రోల్‌బంక్ వద్ద ఉన్న బ్రిడ్జిపై నడి రోడ్డుపై పడుకొని ఉంటున్నాడు. ప్రధాన రహదారి కావడంతో వాహనాలు రద్దీ ఎక్కువగా ఉంటోంది. అందరూ చూస్తూ వెళ్తున్నారు గానీ ఎవరూ పట్టించుకోలేదు. విజయవాడ నుంచి మధిర వెళ్లే రహదారి కావడంతో మధిరకు చెందిన కొందరు అటుగా వెళ్తూ శుక్రవారం అతడి పరిస్థితి గమనించారు. వెంటనే ఆర్‌కే ఫౌండేషన్ బాధ్యులకు సమాచారం ఇచ్చారు. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న ఫౌండేషన్ నిర్వాహకుడు దోర్నాల రామకృష్ణ.. స్థానిక ఎస్సై ఎం.సురేశ్ సూచనలతో సదరు వృద్ధుడిని చేరదీశారు. వైద్య చికిత్సల అనంతరం తమ ఫౌండేషన్‌లోని ఆశ్రమానికి తరలించారు.

వృద్ధుడిని ఆర్‌కే ఫౌండేషన్‌కు తరలిస్తున్న నిర్వాహకులు

ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థులు

మధిర రూరల్, నవంబర్ 3: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) వారి ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొనే ఉమ్మడి జిల్లా జట్లను సర్దార్ పటేల్‌స్టేడియం ఖమ్మంలో అథ్లెటిక్స్, అండర్-14 కబడ్డీ సెలక్షన్‌ను శుక్రవారం నిర్వహించారు. ఈ ఎంపికలో ఆత్కూరు గ్రామసమీపంలో గల శ్రీనిధి పాఠశాల విద్యార్థులు పెరుమాళ్లపల్లి కిషన్ రాజు అండర్-14 లాంగ్‌జంప్, చల్లా కార్తీక కబడ్డీలోఎంపిక య్యారు. వీరు రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొనన్నారు. ఎంపికైన విద్యార్థులను కరస్పాండెంట్, అధ్యాపక బృందం అభినందించారు.

కిషన్‌రాజు, కార్తీక